ఆలేరు రూరల్ : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ రాఘవాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ కవిత, బీఆర్ఎస్ కార్యకర్తలు

తుర్కపల్లి : ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, బీఆర్ఎస్ కార్యకర్తలు

# మోసగాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- ఆలేరులో ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

ఆలేరు, నవంబర్ 4 : ఆలేరు పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శనివారం ఆలేరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, నాయకుడు కల్లూరు రామచంద్రారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ.. మోసగాళ్లకు ఓటుతోబుద్ధి చెప్పాలని, ఆలేరు పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. గతంలో పట్టణం ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ఆలేరు పట్టణంలో డయాలసిస్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బటర్‌ఫ్లై లైట్స్, అండర్ పాస్ బ్రిడ్జి తదితర ఎన్నో పనులు చేశామని, కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పాలనలో చాలీచాలని కరెంటు, ఎరువులతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా లాంటి ఎన్నో పథకాలతో రైతులను ఆనందపరుస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ముచ్చటగా మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించి కేసీఆర్ సారుకు కానుక ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్‌పర్సన్ మొరిగాడి మాధవీవెంకటేశ్, కౌన్సిలర్లు బెతి రాములు, రాయపురం నర్సింహులు, జూకంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, దాసి నాగలక్ష్మీసంతోష్, మూర్తల సునీతారమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ ఆలేరు పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు బాలస్వామి, ఫిలిప్స్, కృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్, శ్రవణ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆలేరు : ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు రామచంద్రారెడ్డి

### అభివృద్ధికి మద్దతుగా చేరికలు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు వడ్లకొండ భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో గాజుల శ్రీకాంత్, మచ్చ బలరాం, గాజుల గణేశ్‌తోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, సర్పంచ్ ఆరె స్వరూప, గౌడ సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ప్రచారం..

రాజాపేట : గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బెడిదె వీరేశం, మండల సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, రజక సంఘం మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు, గజ్జెల రాజు, ఎర్రగోకుల రాజు, చంద్రయ్య, మహేశ్ పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

### ఆలేరు, ఆత్మకూరు(ఎం) మండలాల్లో..

ఆలేరు రూరల్/ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. శనివారం ఆలేరు, ఆత్మకూరు(ఎం) మండలాల్లా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

### తుర్కపల్లి మండలంలో..

తుర్కపల్లి : మండల కేంద్రంతోపాటు మాదాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్, అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బొమ్మలరామారం మండలంలో..

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులుఉ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ జూపల్లి భరత్, నాయకులు సత్యనారాయణ, బాలనర్సింహ, శ్రీకాంత్, మహేశ్ గౌడ్, నాగరాజు, రవి, శాంతాచారి, రవి, కృష్ణ పాల్గొన్నారు.

### మోటకొండూరు మండలంలో..

మోటకొండూర్ : బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు కోసం బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లగౌరయ్య, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేశ్, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొట్ల ప్రశాంత్, నాయకులు నర్సింహులుయాదవ్ పవన్, బుచ్చిరెడ్డి, భిక్షపతి, బాలకృష్ణ, దడిగె మధు, జహంగీర్, కృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ సమావేశం

ఆత్మకూరు(ఎం), నవంబర్ 4 : మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో ఆదివారం జరిగే బీఆర్ఎస్ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ కోరారు. శనివారం మండలంలోని కొరటికల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ నుంచి భారీ బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. అనంతరం జరుగనున్న సభలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ పాల్గొననున్నట్లు తెలిపారు. సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కొరిమాల యాదగిరిగౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, పురుషోత్తం, కృష్ణహరి పాల్గొన్నారు.

## నేడు తుర్కపల్లికి ప్రభుత్వ విప్ సునీత

తుర్కపల్లి, నవంబర్ 4 : ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని వాసాలమర్రి, రాంశెట్టిపల్లి, కొండాపూర్, శ్రీనివాసపురం, గోపాలపురం, నాగాయపల్లి, నాగాయపల్లితండా, జేవులాతండా, పొట్టిమర్రితండా, చిన్నలక్ష్మాపురం, మాదాపురంలో ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పలుగుల నవీన్‌కుమార్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాజాపేట మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

రాజాపేట, నవంబర్ 4 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా బొందుగుల సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డిని శనివారం యాదగిరిగుట్టలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, అర్కాల గాల్‌రెడ్డి, చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED BDS DOCTORS**
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**KIDNY STONES**
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**WANTED**
★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**PLOT FOR SALE**
★DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

**BUSINESS OFFER**
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మురియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైనుకు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ దినపత్రిక, హన్మకొండ
సర్క్యులేషన్ : 9182777626 | సర్క్యులేషన్ : 9182777635 | మేనేజర్ : 9182777635
సర్క్యులేషన్ : 9182777059 | మార్కెటింగ్ : 9182777630 | మార్కెటింగ్ : 9182777630
సర్క్యులేషన్ : 9182777059 | ఫోన్ : 9182777630 | ఫోన్ : 9182777630